ఆధ్యాత్మిక పర్యాటకం...

వ్యయభరితం

(మొదటిపేజీ తరువాయి)

ఆలయ నిర్వాహకులు నిర్దేశించడం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. తిరుమలలో పలువురు పారిశ్రామిక, వ్యాపారవేత్తల సహకారంతో నిర్మించిన కాటేజ్‌లను సిఫార్స్‌ల కనుగుణంగా ఫైవ్‌స్టార్ హోటళ్ళ రేట్లపైనే కేటాయిస్తున్నారు. సాధారణ దర్శనం నుంచి ప్రత్యేక దర్శనం వరకు ప్రతిచోటా టికెట్లు వసూలుచేస్తున్నా రు. ప్రసాదాల రూపం లోనూ ఆర్థిక వనరులు పోగేస్తున్నారు. దీంతో ఆధ్యాత్మిక కేంద్రాల్లో భక్తిభావం పలచనౌతోంది. ఇక్కడకు భగవంతుడి పట్ల ఆరాధనతో కాకుండా విహారయాత్రలో భాగంగా జనం వచ్చే పరిస్థితుల్ని ప్రభుత్వాలే సృష్టిస్తున్నాయి.

కోవిడ్ అనంతరం భారత్‌లో ఆధ్యాత్మిక పర్యాటకం గణనీయంగా పెరిగింది. 2022లో 14.33కోట్ల మంది భారతీయులు వివిధ దేవాలయాల్ని సందర్శించారు. కాగా 66.40లక్షల మంది విదేశీయులు కూడా భారత్‌లోని పలు పుణ్యక్షేత్రాల్ని దర్శించారు. దేశంలోని అతిపురాతన ఆధ్యాత్మిక నగరాల్లో ఒకటైన వారణాశి నుంచి తిరుపతి, పూరి, అమృత్‌సర్, హరిద్వార్, ప్రయాగ్‌రాజ్, కాట్రా, రుషికేష్, మైసూర్, విజయవాడ, మధురై, వేలూరువంటి ఆధ్యాత్మిక కేంద్రాలకు పెద్దెత్తున యాత్రీకులొచ్చారు. ఈ ఆధ్యాత్మికపర్యాటకాన్ని ప్రభుత్వాలు అత్యంత విలువైనవిగా గుర్తించాయి. ఆధ్యాత్మిక కేంద్రాల్ని అభివృద్ధిపరుస్తూనే రాబడి మార్గాల్ని సృష్టించుకుంటున్నాయి. ఒకప్పుడు ఆధ్యాత్మికకేంద్రాల్లో సాధారణ ఆశ్రమాలు, కుటీరాలు మాత్రమే ఉండేవి. భగవంతుడ్ని నేరుగా భక్తుల్ని దర్శించుకునే వెసులుబాటు కలిగేది. కానీ ఇప్పుడు ఆధ్యాత్మిక కేంద్రాల్లో అత్యద్భుతమైన విల్లాల్నుంచి ఆధునిక సదుపాయాలు కలిగిన కాటేజ్‌ల నిర్మాణం పెద్దెత్తున సాగుతోంది. వీటిని సాధారణ హోటళ్ళు, లాడ్జీలకంటే ఎక్కువ ధరలు వసూలు చేసి యాత్రీకులకు అందుబాటులో పెడుతున్నారు. గతేడాది దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటక విలువ 1.28 లక్షల కోట్లుగా అంచనాలేశారు. ఇందులో సగానికిపైగా ప్రభు త్వాలకే చేరుతోంది. వాస్తవానికి భారత్ లౌకిక రాజ్యాంగాన్ని అనుసరిస్తోంది. ఇక్కడి ప్రభుత్వాలు ఏ మత ప్రార్థనాలయాల అభివృద్ధికి నిధుల్ని వెచ్చించే అవకాశంలేదు. కానీ ఇప్పుడీ ఆలయాల్ని ప్రభుత్వాలు వ్యాపార దృష్టితో చూస్తున్నాయి. గతంలో ఆలయాల అభివృద్ధికి కొందరు దాతలు విరాళాలిచ్చి సహకరించేవారు. వీటినుంచి వారు ఎటువంటి లబ్ధి కోరుకునేవారుకాదు. కాగా ఇప్పుడు ప్రధాన ఆలయాల్లో కాటేజీల నుంచి విల్లాల నిర్మాణం వరకు పేరెన్నికగన్న పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు ప్రభుత్వాలే అప్పగిస్తున్నాయి. అలాగే ఆలయాల్లో వివిధ నిర్మాణ బాధ్యతల్ని కూడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాయి. వీటిపై పరోక్షంగా పెత్తనం చేస్తున్నాయి. వీటినుంచి పెద్దెత్తున రాబడి పొందుతున్నాయి. మరోవైపు ఆలయాల్లో దర్శన టికెట్ల విక్రయం నుంచి ప్రసాదాల వరకు ప్రతి దానిపై ప్రభుత్వం జిఎస్‌టి వసూలు చేస్తోంది. దీంతో ఇవి మరింత భారంగా మారాయి.

తాజాగా ఆలయాల్లో భక్తులు హుండీల్లో వేసే మొక్కుబడులపై కూడా ప్రభుత్వం జిఎస్‌టి విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో భక్తులు దేవుడికి సమర్పించే ప్రతి కానుకపైన ప్రభుత్వాలకు పన్ను చెల్లించాల్సిందే. రాన్రాను దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకం అత్యంత వ్యయ భరితంగా మారుతోంది. ప్రభుత్వాల చర్యలు భగవంతునికి, భక్తునికి మధ్య దూరం పెంచుతున్నాయని నిపుణులు వాపోతున్నారు.

ఇక సచివాలయాల్లో

రిజిస్ట్రేషన్లు!

(మొదటిపేజీ తరువాయి)

దోపిడీని అడ్డుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా వారు ఏదోఒక మార్గంలో తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. కొంతమంది రిజిస్ట్రార్‌లు అయితే ఆస్తుల విలువను బట్టి పర్సంటేజీ కూడా డిమాండ్ చేస్తున్నారు. వారు అడిగినంత మామూళ్లు ఇవ్వకపోతే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏదోఒక సాకుచూపి జాప్యం చేస్తూ వస్తున్నారు. ఈ తరహా విధానానికి పూర్తిగా స్వస్తి పలకడంతో పాటు ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు స్థానికంగానే అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతుంది.

మరో ఐదురోజుల్లో శ్రీకారం

గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నవంబర్ 1వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. అందుకోసం ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 10,075 సచివాలయాలు ఉన్నాయి. అయితే 2526 సచివాలయాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురాబోతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఆస్తుల క్రయ విక్రయాలకు సుదూర ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లాల్సి ఉంది. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్‌కు అవసరమైన డాక్యుమెంట్‌లో చిన్న కాగితం మర్చిపోయి వచ్చినా తిరిగి గ్రామాలకు పరుగు తీయాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్లు సకాలంలో పూర్తి చేసుకోలేకపోతున్నారు. అందుకోసం పల్లెప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తొలి విడతగా 50 గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలను ప్రారంభించబోతుంది. రెండో విడతలో 1500 గ్రామాల్లో ఈ సేవలను విస్తరింపజేయనుంది. నవంబర్ 1 నుంచి 50 గ్రామాలతో పాటు 2476 పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లను అందుబాటులోకి తీసుకురాబోతుంది. దీంతో అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రాబోతున్నాయి.

సాఫ్ట్‌వేర్ సమస్యలు ఉండవు

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 268 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు 13 జిల్లా కేంద్రాల్లో జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్) కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కొత్త సాఫ్ట్‌వేర్ తో పాటు పాత సాఫ్ట్‌వేర్ కూడా అందుబాటులో ఉంచబోతున్నారు. పాత సాఫ్ట్‌వేర్ విధానంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కొంత జాప్యం జరుగుతుండడంతో తాజాగా కొత్తగా ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా సాఫ్ట్‌వేర్ ను రూపొందించారు. దీంతో ప్రజలకు సమయం వృథా కాకుండా అత్యంత వేగవంతంగా అప్పటికప్పుడే రిజిస్ట్రేషన్ పూర్తి కానుంది.

అవినీతికి అడ్డుకట్ట

ప్రభుత్వానికి ఆదాయాన్ని అందించే శాఖల్లో స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. అంతే ముందు వరుసలో అక్రమాలు, అవినీతి మామూళ్లులో కూడా ఆ శాఖ ఎప్పుడూ ఆరోపణలను ఎదుర్కొంటూనే ఉంటుంది. ఏసీబీ దాడుల్లో ఎక్కువ శాతం రిజిస్ట్రేషన్ ఉద్యోగులే దొరికిపోతున్నారంటే ఆ శాఖలో అక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో స్పష్టమవుతుంది.

అయితే వీటన్నింటికి పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం సచివాల యాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలను తీసుకురావాలని నిర్ణయం తీసుకోవడంతో పాటు ఆ దిశగా అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. కొత్త సాఫ్ట్‌వేర్ రూప కల్పనలో పలు ప్రత్యేకతలను చాటుకుంది. దీంతో సేవలు వేగవంతంగా పూర్తి కావడంతో పాటు అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలు రిజిస్ట్రేషన్ సేవలు పొందే వెసులుబాటును కల్పించబోతున్నది.

నదుల అనుసంధానం కోసం నిరా?

- ప్రాధికార సంస్థ ఏర్పాటు
- కేంద్ర జలశక్తి శాఖ మార్గదర్శకాలు

అమరావతి,ఆంధ్రప్రభ: నదుల అనుసంధానంపై కేంద్ర జలశక్తి నేషనల్ ఇంటర్ లింకింగ్ ఆఫ్ రివర్స్ అథారిటీ (నిరా) పేరుతో ప్రాధికార సంస్థను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు నిరా మార్గదర్శకాలను రూపొందించినట్టు అధికారిక సమాచారం గోదావరి-కావేరితో సహా దేశంలోని నదుల అనుసంధాన పర్యవేక్షణ బాధ్యతలన్నిటినీ ఇప్పటివరకు జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యుడిఏ) పర్యవేక్షిస్తోంది. అనుసంధాన పనులన్నిటినీ వేగవంతం చేయటంతో పాటు భాగస్వామ్య రాష్ట్రాలతో చర్చించి ఒప్పించటం, సాంకేతిక అడ్డంకులను తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టటం, నిధుల ఏర్పాటు, టెండర్లు, డీపీఆర్ ల తయారీ తదితర అనేక పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించేందుకు వీలుగా నిరా ఏర్పడుతోంది. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌ల మధ్య కొనసాగుతున్న కెన్-బెట్వా (కేబీఎల్ పీ) నదుల అనుసంధాన ప్రక్రియ రెండో దశ నుంచే నిరా పర్యవేక్షణ ప్రారంభం అవుతుందని అధికారవర్గాల సమాచారం. నిరా మార్గదర్శకాల్లో అనుసంధాన ప్రాజెక్టుల నిర్మాణంలో కేంద్ర, రాష్ట్రాల వాటాలపై జలశక్తి స్పష్టతనిచ్చింది. జాతీయ ప్రాజెక్టుల్లో తమ వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. నదుల అనుసంధానం పరిధిలోకి వచ్చే ప్రాజెక్టులకు మాత్రం 90 శాతం వాటాను కేంద్రం, 10 శాతం వాటాను ఆయా భాగస్వామ్య రాష్ట్రాలు భరించేలా నిరా ఏర్పాటులో భాగంగా మార్గదర్శకాలు రూపొందించారు. కెన్-బెట్వా (కేబీఎల్ పీ) ప్రాజెక్టు నుంచి ఈ మార్గదర్శకాలు అమలవుతాయని జలశక్తి వెల్లడించింది. 10.62 లక్షల హెక్టార్లకు నీరందించే కెన్ - బెట్వా అంచనా వ్యయం రూ 44,605 కోట్లలో 90 శాతం కేంద్రం, 10 శాతం వ్యయాన్ని ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలు దామాషా పద్ధతిలో భరిస్తాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో సుమారు రూ 40 వేల కోట్ల అంచనా వ్యయంతో కూడిన గోదావరి-కావేరి అనుసంధాన పనుల కోసం కేంద్ర ప్రభుత్వం 36 వేల కోట్లను సమకూర్చాల్సి ఉంటుంది.

1,896 మంది పశుసంవర్ధక

సహాయకుల నియామకం

డిసెంబర్‌లో పరీక్షలు: మంత్రి డాక్టర్ సీదిరి వెల్లడి

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్ర వ్యాప్తంగా 1,896 మంది పశు సంవర్ధక సహాయకుల నియమకాన్ని చేపట్టనున్నట్టు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు. పశు సంవర్ధక సహాయకుల నియామకానికి సంబంధించిన ఈ ఏడాది డిసెంబరులో పరీక్షలు నిర్వహించి వెంటనే నియామక ప్రక్రియను ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు మొదటి విడతలో 3,033 పశుసంవర్ధక సహాయకులను, రెండవ విడతలో 1,619 పశుసం వర్ధక సహాయకులను ఆర్బీకేల్లో నియమించినట్టు తెలిపారు. త్వరలో చేపట్టనున్న పశుసంవర్ధక సహాయకుల ఉద్యోగాల భర్తీని కూడా పూర్తి పారదర్శకంగా చేపడ తామని మంత్రి సీదిరి తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

చొప్పున అలా మూడు చోట్ల యాత్ర సాగనుంది. ఎస్సీ,ఎస్టీబీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన ముఖ్య నాయకులు ఈ యాత్రలో పాల్గొంటారు. ఈ యాత్ర మధ్యాహ్న భోజన సమావేశంతో ప్రారంభమై సాయంత్ర వరకు సాగనుంది. చివరిగా ఆ నియెజకవర్గంలోని ఓ ప్రాంతంలో బహిరంగ సభ నిర్వహిస్తారు.

భోజనంతో యాత్ర ప్రారంభం

ప్రతి నియోజకవర్గంలో బస్సు యాత్ర భోజనంతో ప్రారంభమవుతుంది. అందులో ఎమ్మెల్యేలు, ప్రాంతీయ సమన్వయకర్తలు, ముఖ్య నాయకులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ వర్గాలకు చెందిన 200 మంది నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. అనంతరం మీడియాతో మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు.

పకడ్బందీగా రూట్‌మ్యాప్

బస్సు యాత్ర వెళ్లే మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు, నాయకులు ముందుగా నిర్ణయించిన స్టాప్‌లలో ప్రజలతో మమేకమయ్యే విధంగా కొన్ని స్టాప్ లను పెట్టి స్వాగతించే విధంగా బోర్డులు పెడతారు. అటువంటి చోట్ల ఆగి బస్సుపై ఏర్పాటు చేసిన వేది కపై నుంచి ముఖ్య నాయకులు మాట్లాడేలా ప్రణాళిక రూపొందించారు. ప్రతి నియోజకవర్గంలో బస్సు యాత్ర చివరిగా ఒక బహిరంగ సభ ఏర్పాటు చేస్తారు. అక్కడ, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలాగా స్థానిక నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ లేదా మైనార్టీ నాయకులు పాల్గొని వారి సంఘలను ఉద్దేశించి మాట్లాడతారు.

ఒకేఒక్కడు సీఎం జగన్

భారతదేశంలో సామాజిక న్యాయాన్ని, ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్, సామాజిక న్యాయం అనే పదానికి అసలు సిసలైన నిర్వచనాన్ని ఈ నాలుగున్నరేళ్ల పాలనలో చాటిచెప్పారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గురువారం నుంచి మూడు ప్రాంతాల్లో ప్రారంభం కాబోతున్న సామాజిక సాధికార యాత్ర వివరాలను మంత్రులు జోగి రమేష్, మేరుగు నాగార్జున,

నేటినుంచి వైసీపీ సామాజికభేరి

ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే జియావుద్దీన్ ఇతర పార్టీ ముఖ్య నేతలు వివరించారు. ఈ సందర్భంగా తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం సామాజిక సాధికార యాత్ర వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వాన్ని పటిష్టపరుస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఒక్కతాటిపైకి వచ్చి పేదలకు - పెత్తందార్లకు మధ్య జరిగే యుద్ధంలో గొంతు గొంతు కలిపి ఏకమై జగన న్నకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలో బీసీ అంటే బిజినెస్ క్లాస్.. జగనన్న పాలనలో బీసీలను సమాజానికి బ్యాక్‌బోన్ క్లాస్‌గా మార్చారన్నారు.

అలాంటి జగనన్నకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉంది. మూ డు విడతల్లో బస్సు యాత్ర ఉంటుందన్నారు. మొదటి విడత ఇచ్చాపురం, తెనాలి, శింగనమల మూడు చోట్ల కూడా రణభేరి మోగించబోతున్నామన్నారు. పెత్తందార్ల కోటలను బద్దలు కొట్టేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలమంతా సంఘటితంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. నిజం గెలవాలని కాకుండా చంద్రబాబు పాప పరిహార యాత్ర అని భువనేశ్వరీ పేరు పెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు.

మాది పేదల యాత్ర, వారిది జైల్లోని వ్యక్తి కోసం యాత్ర

దళితుల మీద చంద్రబాబు హయాంలో జరిగినన్ని దాడులు మరెప్పుడూ జరగలేదని, వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల బతుకులు మారాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. సామాజిక సాధికార యాత్ర పేరుతో తాము పేదల కోసం బస్సు యాత్ర చేస్తుంటే, నిజం గెలవాలనే పేరుతో వారు జైల్లో ఉన్న వ్యక్తి కోసం యాత్ర చేస్తున్నారంటూ మంత్రి భువనేశ్వరిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

చేసిన మేలు చెప్పుకునేందుకే సామాజిక సాధికార యాత్ర

చేసిన మేలు చెప్పుకునేందుకే సామాజిక సాధికార యాత్ర చేస్తున్నామని మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు ఈ యాత్ర ద్వారా వివరిస్తామని చెప్పారు. పేదల పిల్లలకు ఇంగ్లీషు మీడియం వద్దని, ఇళ్ల పట్టాలు వద్దనీ, అమరావతిలో పేదలు ఉండడానికి వీల్లేదని చంద్రబాబు ప్రయత్నించారని, వారిని ఆలయాల్లోకి కూడా రానివ్వలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థపై పవన్ కల్యాణ్ డ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారంటూ మంత్రి మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న దళిత విద్యార్థులతో పవన్ ఇంగ్లీష్‌లో మాట్లాడగలరా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కూడా అందించాలనే తపనతో ముఖ్యమంత్రిగా జగన్ పని చేస్తున్నారని మాజీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. పనులు లేని సమయంలో చేయి చాచి అడుక్కునే పరిస్థితి రాకూడదని సీఎం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని చెప్పారు.

కరోనా సమయంలో తిండిలేక అనేక రాష్ట్రాల్లో ప్రజలు చనిపోయారని, కానీ జగన్ పుణ్యమా అని ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి పరిస్థితి రాలేదని అని మాజీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇది పేదలంతా కలిసి పెత్తాందారులను ఎదుర్కొనే యాత్ర అని మాజీ ఎమ్మెల్యే జియావుద్దీన్ పేర్కొన్నారు. ఈ యాత్ర సామాజిక అవసరతకోసమేనని ఎస్టీ సెల్ ఛైర్మన్ హనుమంత్ నాయక్ చెప్పారు.

నెత్తురోడిన దేవరగట్టు

(మొదటిపేజీ తరువాయి)

బద్దలు కొట్టుకునే ఆచారం. అందుకు ఈ ఏడాది కూడా అతీతం కాదు. తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తామంటున్నారు నిర్వాకులు. మంగళవారం అర్ధరాత్రి మొదలై బుధవారం తెల్లవారుజా మున వరకు కొనసాగిన బన్ని జైత్రయాత్రలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా 100మందికిపైగా గాయాలైనాయి. వారిలో 8మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్సకోసం ఆలూరుకు తరలించారు. కర్రలయుద్ధం నిషేధమని పోలీసులు ప్రకటించినప్పటికీ భక్తులు పట్టించుకోలేదు. లక్షల్లో ప్రజలు రావడంతో పోలీసులు కూడా ఏమీ చేయలేకపోయారు.

ఏం జరిగిందంటే...

దేశంలోనే ప్రసిద్ధిగాంచిన కర్నూలు జిల్లాలోని దేవరగట్టులో అపశ్రుతి చోటు చేసుకుంది. విజయదశమినాడు దేవరగట్టులోని మాళ సహిత మల్లేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా బుధవారం అర్ధరాత్రి మొదలైన బన్నీ జైత్రయాత్రలో లక్షలాది మంది భక్తులు కర్రలతో పాల్గొన్నారు. సంప్రదాయం ప్రకారం మల్లేశ్వర స్వామి విగ్రహాన్ని తీసుకునేందుకు రెండు గ్రామాల వారి మధ్య కర్రల యుద్ధం మొదలైం ది. దీంతో దేవరగట్టు ప్రాంతం రక్తసిక్తం అయింది. దాదాపు 100 మం దికి తలలు పగిలి గాయాలయ్యాయి. ఇదే సమయంలో మాల మల్లే శ్వర స్వామి ఉత్సవం సింహాసన కట్ట వద్దకు చేరుకునే సమయంలో సమీపంలో ఉన్న రావి చెట్టుపైకి పెద్దఎత్తున భక్తులు ఎక్కారు. అయితే ఊహించని విధంగా ఒక్కసారిగా చెట్టు కొమ్మ విరిగి పడింది. దానిపై కూర్చొన్న ఆస్పరి గ్రామానికి చెందిన మాల గణేష్ (20) జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే సందర్భంలో జరిగిన తొక్కిసలాటలో మొలగవల్లి కొట్టాలకు చెందిన రామాంజనేయులు, కర్ణాటక ప్రాం తంలోని బళ్లారికి చెందిన ప్రకాష్ తీవ్రంగా గాయపడ్డారు. వీరికి మె రుగైన చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికి త్స పొందుతూ మృతి చెందారు. మొత్తంగా రాత్రి 11.30 గంటలకు ప్రారంభమైన ఉత్సవం బుధవారం ఉదయం 6 గంటలకు ముగి సింది. బన్ని జైత్రయాత్రలో దేవరగట్టు చుట్టూ ఉన్న 11 గ్రామాలకు చెందిన దాదాపు 2 లక్షల మంది భక్తులు సంప్రదాయంగా పరిగణించే దేవరగట్టు కర్రల సమరంలో పాల్గొన్నారు. బన్నీ జైత్రయాత్ర ఉత్స వంలో 84 మందికి తలకు గాయాలు కాగా సులువాయి గ్రామానికి చెం దిన లక్ష్మి గుండె నొప్పితో మృతిచెందింది. కురుకుంద గ్రామానికి చెందిన ఈశ్వర్, కుందనగుత్తి గ్రామానికి చెందిన వెంకటస్వామి, కమ్మ రచేడు గ్రామానికి చెందిన పెద్దయ్య, బళ్లారికి చెందిన జంబన్న, సులు వాయి గ్రామానికి చెందిన అన్న ప్రభువులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరికి అక్కడే శిబిరంలో చికిత్స అందించారు. అయితే వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉండడంతో ఆలూరు ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్సను అందిస్తున్నారు.

బన్ని యాత్ర ఇలా..

దేవరగట్టులోని 880 అడుగుల కొండపై నెలకొన్న మాళమ్మ, మల్లేశ్వరుని కళ్యాణోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అర్ధరాత్రి విజయదశమి పర్వదినం సందర్భంగా వేలాదిమంది భక్తులు కర్రలు చేతపట్టి బన్నీ జైత్రయాత్రకు తరలివచ్చారు, కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఉన్నతాధికా రుల పర్యవేక్షణలో ఫ్లడ్ లైట్ల వెలుతురులో సీసీటీవీల నిఘాలో దేవరగట్టు ఆలయ కమిటీ, ఉత్సవ నిర్వహణ గ్రామాలు నెరణికి, నెర ణికి తాండ, కొత్తపేట గ్రామాలకు చెందిన భక్తులు బయలుదేరి వచ్చి దేవరగట్టులోని పాలబండపై నిలిచారు. ఈ బన్ని జైత్రయాత్ర ఉత్స వాన్ని మూడు గ్రామాల ప్రజలు, భక్తులు ఎటువంటి కక్షలు, కార్పణ్యా లు, సొంత ప్రయోజనాల ఆశించకుండా, అల్లర్లు గొడవలు చేయకుం డా ప్రజాక్షేమం కోరి కలిసికట్టుగా అందరూ ఒకటిగా నిలిచి విజయవం తం చేయాలని పాలపై ప్రమాణం చేశారు. పాల బాస చేసిన మూడు గ్రా మాల పెద్దలు కలిసి అర్ధరాత్రి 11:56 నిమిషములకు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తికొండ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డిలకు బన్నీ జైత్రయాత్ర ఉత్సవ ప్రారంభ సూచికగా స్వామివారి బండారు అందజేసి ఉత్సవాన్ని ప్రారంభిస్తున్నట్లుగా తెలియజేశారు. అనంతరం బన్ని ఉత్సవం ప్రారంభమైనట్లుగా ప్రజలకు భక్తులకు తెలియజేస్తూ ఔట్లను పేల్చారు. పాలబండ వద్ద నుండి ఒక్కసారిగా సముద్ర మట్టానికి 880 అడుగులు పై ఎత్తులో కొండపై కూర్మావతారం లో వెలిసిన శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి దేవాలయానికి కర్రలు దివిటీలు చేతపట్టి డుర్.. ర్. ర్... ర్... పరాక్.. గోపరాక్ అంటూ అరు స్తూ వందలాది మంది గుంపుగా ఒక్కటిగా ఒక్కసారిగా కర్రలు చేతపట్టి పరుగులతో బయలుదేరారు. విజయదశమి పర్వదినం రోజున ఉదయం కళ్యాణోత్సవం జరిపిన శ్రీ మాళ మల్లేశ్వర స్వామి వారి విగ్రహాలను రాత్రి జరిగే జైత్రయాత్రను కొండపై నుండి పల్లకి, విగ్రహ మూర్తులను కిందకు తీసుకొని వచ్చి సింహాసన కట్టపై పెట్టారు. సింహా సన కట్టపై విగ్రహమూర్తులకు పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి విగ్రహాలు, పల్లకిని మోస్తూ వేలాది మంది కర్రలు చేతపట్టి ముందుకు కదలగా చుట్టుపక్కల గ్రామాలతో పాటు కర్ణాటక, లంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి సైతం హాజరైన ఆశేష భక్తుల కోలాహలం నడుమ (బన్నీ) జైత్రయాత్ర మొదలయ్యింది. భక్తు లు గాలిలో కర్రలను ఆడిస్తూ జైత్రయాత్రలో పాల్గొన్నారు. బన్నీలో పాల్గొన్న భక్తులు గాలిలో కర్రలు ఆడిస్తు సింహాసన కట్టనుండి బయలు దేరిన జైత్రయాత్ర తేరు బజారు వీధిలో నుండి పాదాలగట్టముండ్ల బండ మీదుగా రాక్షసపడి చేరుకుంది.

> ఎదురుబసవన్న గుడి వద్దకు చేరుకోగానే భక్తులు కర్రలను దించి నిశ్శబ్దంగా నిలవడంతో గిరి స్వామి కార్ణికం (భవిష్యవాణి) వినిపిం చారు. భవిష్యవాణిలో భాగంగా ''గంగి వళయ దండిగే నింతు నాలు క్కు బాగా మాడిధాలే నగేహళ్ళి'' అనగా పత్తిధర రూ. 7700, జొన్నలు రూ. 4100 ధర పలకనుందని, మూడు, ఆరు - ఆరు వర్ణ ఆగితూ అంటూ పురోహితుడు భవిష్యవాణి తెలపారు. భవిష్యవాణి ముగిసిన అనంతరం తిరిగి మొదలైన జైత్రయాత్ర సింహాసన కట్ట వద్దకు చేరుకొగానే శ్రీ మాళమల్లేశ్వరుల విగ్రహాలను ఆశీనులను చేసి అక్కడ భక్తులు, ప్రజల చప్పట్లు నడుమ ముగిసింది.
>
> **భవిష్యవాణి వినిపించిన గిరి స్వామి**

రక్తాన్ని అర్పించిన గోరువయ్య

భక్తులు, పురాణాలు చెబుతున్నట్లుగా శ్రీ మాళమల్లేశ్వర స్వామివారు ఇచ్చిన మాట ప్రకారం రాక్షసపడి వద్ద కంచబీర వంశానికి చెందిన గోరువయ్య బసవరాజా స్వామి తన కాలుపిక్క నుండి మణి మల్లాసురులనే రాక్షసులుగా పేర్కొంటున్న రాతి గుండ్లకు రక్తాన్ని అర్పించిన అనంతరం భక్తుల కోలాహలం నడుమ జత్రయాత్ర శమీ వృక్షానికి చేరుకుంది. అక్కడ సుమారు రెండు గంటలసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత మొదలైన జైత్రయాత్ర చెరువు కట్ట మీదుగా ముందుకు కదిలింది. సుమారు ఆరు కిలోమీటర్ల మేర కటిక చీకటిలో భక్తులు దివిటీలు, కర్రలతో ముందుకు కదిలారు. అర్ధరాత్రి మొదలైన జైత్రయాత్ర తెల్లవారుజాము 6 గంటల స